
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 27 | జనవరి | 2026 ◆ పేజీలు : 5


## ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు,సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కట్టా రాకతో కాంగ్రెస్ గెలుపు
# కష్టంగా మారింది.!

బిఆ ర్ఎస్ చైర్ పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి



**ఖమ్మం వైరా: జనవరి 26 ప్రజా జ్యోతి** వైరా పురపాలక పరిధిలోని ఎన్నికలు కొద్దిరోజుల్లో జరుగనున్న నేపథ్యంలో అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, నువ్వా, నేనా అన్నట్టు రంగంలో నిలిచాయి. ఈ క్రమంలో పార్టీల ప్రత్యర్ధులు పరస్పర ఎత్తుగడలతో ముందుకు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీకి టిడిపి పొత్తు ఉంటుందని భావించినప్పటికీ, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తటస్థంగా ఉండాలని భావించినట్టు తెలిసింది. సిపిఎం పార్టీ ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీతో పొత్తు ఒప్పందం కుదిరింది. ఆ పార్టీకి నాలుగు వార్డులు, ఒక కో ఆప్షన్ నెంబర్ తో పాటు వైస్ చైర్మన్ పదవి ఇవ్వటానికి సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ బలమైన కౌన్సిలర్ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది. సిపిఐ మిత్రపక్షం కావడంతో ఆ పార్టీ కాంగ్రెస్ తోనే ప్రయాణిస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర పడుతున్న కొద్ది, పురపాలకంలో రాజకీయ వేడి రసవత్తంగా మారుతుంది. ఇరుపార్టీలు ఏ వార్డుల్లో ఎవరికి బీఫాములు ఇచ్చేదాన్ని బట్టి కూడా గెలుపోటములు నిర్ణయించే అవకాశం ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ చైర్ పర్సన్ అభ్యర్థిగా మాజీ జిల్లా అధ్యక్షుల పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి పేరు వినిపిస్తుంది. అదేవిధంగా మాజీ రాష్ట్ర మార్కెట్ వైస్ చైర్మన్ బొర్ర ఉమాదేవి పేరు కూడా వినిపిస్తుంది. అయితే దుర్గాప్రసాద్ గతంలో మేజర్ గ్రామపంచాయతీ కి సర్పంచ్ గా పనిచేశారు. ఉమాదేవి వైరా జడ్పిటిసిగా పనిచేసిన అనుభవం ఉంది. బొర్ర రాజా కుటుంబానికి వైరా ప్రజలతోని బలమైన రాజకీయ అనుబంధం ఉంది. వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, పూవాళ్ళ దుర్గా ప్రసాద్, నూతి సత్యనారాయణ, బొర్ర రాజా, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, సమిష్టిగా వార్డుల అభ్యర్థులను భర్తీ చేసి, ఎన్నికలను ఐక్యంగా నిర్వహించుకుంటే, తప్ప ఈజీగా పురపాలకను కాంగ్రెస్ గెలవలేదు.! కాంగ్రెస్ లో ఉన్న గ్రూపు రాజకీయాలను తమకి అనువుగా మలుసుకొని, మున్సిపాలిటీని కైవాసం చేసుకోవటానికి బిఆర్ఎస్ పార్టీ యత్నిస్తుంది. సిపిఎం పార్టీ తోడవడంతో హ్యూహాత్మక ఎత్తులకు పదును పెడుతున్నారు.



## హక్కులతో పాటు, బాధ్యతలను గుర్తించాలి

- ♦ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ♦ ట్యాంక్ బండ్ వద్ద అట్టహాసంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.కలెక్టర్ సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని, బాధ్యతలు కూడా అని అన్నారు. దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తెలిపారు.మన రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగమని కలెక్టర్ అన్నారు.గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, శ్రీ చైతన్య విస్ట, న్యూ విజన్ హైస్కూల్,

మిగతా 2 లో... ▸

## చౌడవరం మహిళపై కత్తి దాడి

- ♦ పరిస్థితి విషమం.. ఖమ్మం ఆస్పత్రికి తరలింపు





**వేంసూర్ జనవరి 26 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలోని చౌడవరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన పత్తేపురపు రాఘవమ్మపై అదే గ్రామానికి చెందిన గట్ల శివ అనే యువకుడు కత్తితో దాడి చేసి పరారయ్యాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన రాఘవమ్మ పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో కుటుంబీకులు ఆమెను వెంటనే సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆమె పరిస్థితి మరింత విషమించడంతో ఖమ్మం నగరంలోని స్తంభద్రి ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆమెకు అత్యవసర చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనపై వేంసూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు గట్ల శివ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, రాఘవమ్మ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తునారు

## కల్లూరు మున్సిపాలిటీలో 3.23 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- ♦ సెంటర్ లైటింగ్, డ్రైనేజీల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా.



**కల్లూరు జనవరి 26 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో 3.23 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్. కల్లూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లో భాగంగా హనుమతండ నుండి జాతీయ రహదారికి ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ పనులకు 180 లక్షల వ్యయంతో సోమవారం సత్తుపల్లి శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. మరియు జాతీయ రహదారి కూడలి జంక్షన్ ను 50లక్షల రూపాయలతో అభివృద్ధి చేయుటకు, ప్రధాన రహదారి వర్షపు నీరు కాలువలు ఏర్పాటుకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ, దామాల రాజు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హక్కులతో పాటు, బాధ్యతలను గుర్తించాలి





(మొదటి పేజీ తరువాయి... )

టిజిడబ్ల్యుఆర్ఎస్, టేకులపల్లి, కెజిబివి అర్బన్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్, తెలంగాణ విద్యారణ్య స్కూల్ ల దేశభక్తి స్ఫూరించే గేయాలు, క్లాసికల్, మాస్, జానపద గేయాలకు నృత్యాలు వీక్షకులను ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాధికారిని చైతన్య జైని, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి,జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, అధికారులు, పెద్ద సంఖ్యలో వీక్షకులు పాల్గొన్నారు.

## కేశ్వపురం లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో కేశ్వపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి బానోత్. మమత శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బానోత్. మమత శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ప్రజాస్వామ్య బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. బెల్లం మాధవి రామారావు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**ఖమ్మం, జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు హాజరై మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన భారత రాజ్యాంగం ఇతర ప్రజాస్వామిక దేశాలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. మహనీయుల చూపిన బాటలో అందరూ పయనించాలని కోరారు. తొలుత ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జెండా ఆవిష్కరణ గావించారు . ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, సీనియర్ నాయకులు మొహిద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణు,యూనియన్ నాయకులు మేడి రమేష్, శివాజీ, రామారావు, అశోక్, నాగేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొరీళ్ళ పాడు తండా తండాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో గోరీళ్ళ పాడు తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి బానోత్ సరస్వతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బానోత్ సరస్వతి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ప్రజాస్వామ్య బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తేజావత్ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగరాం తండాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో లింగరాం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి బానోత్ పుష్ప రవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బానోత్ పుష్ప రవి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ప్రజాస్వామ్య బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**నేలకొండపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి:** మండలంలోని మంగాపురం గ్రామంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ దిరావత్ అశోక రాణి( రాధాకృష్ణమూర్తి ) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జెండాను ఎగరవేశారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రీడలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం హెడ్మాస్టర్ ఆనంద సర్పంచ్, ఉప సర్పంచ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, భూక్య గోబ్రియ నాయక్, భూక్య సితియా నాయక్, తేజావత్ కోటేశ్వరావు, పాలకమండలి సభ్యులు, భూక్య సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ సింగ్ తండాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి భూక్య. సావిత్రి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి భూక్య. సావిత్రి కోటేశ్వరావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ప్రజాస్వామ్య బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగ్గులోత్.వసంత, గ్రామపంచాయతీ కార్యదర్శి మధు పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ భాష





- **విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ అభినందనీయం**

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** రఘునాధపాలెం మండలం చేరుకొమ్ము తండా గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని కార్యక్రమాన్ని గ్రామలో సర్పంచ్ భూక్య భాష , ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వేపకుంట్ల పాఠశాలలో చేరుకొమ్ము తండా సర్పంచ్, గ్రామం పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ భూక్య భాషా, ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులుకు 8 మందికి సర్పంచ్ ఆధ్వర్యంలో 50,000,వేల రూపాయలు విలువ చేసే.సొంత ఖర్చులతో పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్లు కొనుగోలు చేసి సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పాఠశాల విద్యార్థులను గ్రామ సర్పంచ్ భాష,ఉద్దేశించి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత విద్యార్థులు దూరాభారం వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ భాష గ్రామ విద్యార్థులకు అండగా నిలిచారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థితికి చేరుకోవాలని, గ్రామీణ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకుని ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టాలని అన్నారు.విద్యార్థులకు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించిన గ్రామ సర్పంచ్ అభినందనీయమని.విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.



# డ్రైవర్ దృష్టి - మెరుగైన దృష్టి ద్వారా రోడ్డు భద్రత




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భారతదేశంలోని ప్రముఖ కంటి సంరక్షణ ప్రదాతలలో ఒకటైన వాసన్ ఐ కేర్. డ్రైవర్లలో మెరుగైన దృష్టి మరియు సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను నిర్ధారించడం లక్ష్యంగా రోడ్డు భద్రతా అవగాహన చొరవు అయిన డ్రైవర్ దృష్టి ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించింది. జనవరి 11 నుండి ఫిబ్రవరి 11, 2026 వరకు కొనసాగుతుంది.క్రమం తప్పకుండా కంటి తనిఖీల ప్రాముఖ్యత, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించడం మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో మంచి కంటి చూపు పాత్ర గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించడంపై ఈ ప్రచారం దృష్టి పెడుతుంది. డ్రైవర్ల కోసం ఉచిత దృష్టి పరీక్షా శిబిరాలు నిర్వహించబడుతున్నాయి.ఇక్కడ నిపుణుల బృందం సమగ్ర కంటి తనిఖీలు నిర్వహిస్తుంది.ఈ చొరవలో భాగంగా, వాణిజ్య డ్రైవర్లకు వక్రీభవన లోపాలు,కంటిశుక్లం,డ్రైవింగ్,రహదారి భద్రతను ప్రభావితం చేసే ఇతర కంటి సంబంధిత పరిస్థితుల వంటి సాధారణ దృష్టి సమస్యల కోసం పరీక్షించబడుతుంది.తదుపరి చికిత్స అవసరమయ్యే వారిని మార్గనిర్దేశం చేసి, అధునాతన సంప్రదింపులు మరియు సంరక్షణ కోసం సమీపంలోని వాసన్ ఐ కేర్ సెంటర్కు పంపబడుతుంది.ఈ ప్రచారంలో ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్సలు (పరిమిత స్లాట్లు) అందించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ప్రీ-ఆపరేటివ్ ఇన్వెస్టిగేషన్స్,మందులు ఉన్నాయి.ఈ చొరవ గురించి సురక్షితమైన డ్రైవింగ్కు మంచి దృష్టి కీలకమైన అంశం. డ్రైవర్ దృష్టిప్రచారం ద్వారా, డ్రైవర్లలో అవగాహన కల్పించడం మరియు రోడ్డు ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గించడానికి క్రమం తప్పకుండా కంటి తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వమని వారిని ప్రోత్సహించడం మా లక్ష్యం వాసన్ ఐ కేర్ నివారణ సంరక్షణ, అవగాహన కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న నాణ్యమైన కంటి సంరక్షణ సేవల ద్వారా కమ్యూనిటీలలో దృష్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తూనే ఉంది.వాసన్ ఐ కేర్ వైద్యుల బృందం పాల్గొంది.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా భారత 77 వ గణతంత్ర వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ... భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారనీ. రాజ్యాంగంన్నీ దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని అన్నారు, భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానుభావులకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వాలు ప్రజలు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ భక్తి తో మెలగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్,కేతినేని హరీష్, వడ్డేం విజయ్,గుత్తా సీతయ్య, వనమా వాసు,వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మీగడ రామారావు, రాజేశ్వరి, మేకల సత్యవతి, పసలం వెంకటేశ్వర్లు, చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గడిపుడి వెంకటేశ్వర్లు,ప్యారిస్ వెంకన్న,మందపల్లి కోటేశ్వరరావు,గుడెపిన్ని నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు, నల్లమల రంజిత్, కాసాని బ్రహ్మం, మహిళా నాయకురాళ్లు తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, పావని, ఘర్ రవీందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం:సర్పంచ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వుయ్యూరు ద్రాక్షవతి, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గ్రామ పెద్దలు రాజ్యాంగ నిర్మాతల చిత్రపటాలకు నివాళులర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ ఏడాది వేడుకల్లో గ్రామ యువత భాగస్వామ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్కినపల్లి లక్ష్మి , సెక్రటరీ నాగరాజు , అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ప్రజలు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలు ఘనంగా గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

# ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేంసూరు జనవరి 26 ప్రజాజ్యోతి:** వేంసూర్ మండలం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ప్రతి గ్రామంలో పాఠశాలలో. పంచాయితీ కార్యాలయాలు. మువన్నెల జెండాతో మెరిసి పోయాయి దేశభక్తి వెళ్ళు విరిసింది నాయకులు మొదలుకొని గ్రామంలో ఉండే ప్రజలు వరకు చాలా ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు పంచుకున్నారు.

# సంధ్య తండాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గ పరిధి లోని కూసుమంచి మండలంలో సంధ్య తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచి బోంగ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బోంగ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ప్రజాస్వామ్య బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. భూక్య. సైదమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి రాహుల్ పాలకమండలి సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశం రాజ్యాంగాన్ని రచించుకొని 26 జనవరి, 1950 న అమలులోకి తెచ్చుకొని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందని అన్నా రు.ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు అందరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని, రాబోయే మునిసిపల్ ఎన్నికలు అలాగే సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో,చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కి దాతల ఆర్థిక సహాయం

- రూ.5 లక్షలను ప్రకటించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్



**నేలకొండపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి గ్రామస్తులు ముందుకొచ్చారు. మండలం లోని కట్టుకాచారం ప్రాధమికొన్నత పాఠశాల లో సోమవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కి కొరారు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్ధం మనవడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీకాంత్ రూ.5 లక్షల ను ప్రకటించారు. అదే విధంగా మెరిట్ స్కాలర్షిప్ కింద ప్రతీ ఏటా అన్ని తరగతుల విద్యార్థులకు అందిస్తానని ప్రకటించారు. స్థానిక ఉప సర్పంచ్ నెల్లూరి మోహన్రావు విద్యార్థుల దాహార్తి కోసం రూ.50 వేల విలువైన వాటర్ కూలర్ ను అందించారు. గ్రామానికి చెందిన ఏటుకూరి చిన్న పుల్లయ్య మధ్యాహ్నం భోజనం కు అవసరమైన వంట గ్యాస్ స్టౌవ్ ను బహుకరించారు. గోపాలమిత్ర సంఘం జిల్లా బహుమతులు అందిస్తున్నారు. రిటైడ్ ఉపాధ్యాయురాలు సునంద దేవీ రూ.2016 ను పాఠశాల క్రీడలకు ప్రోత్సాహం గా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాసు మాట్లాడారు...పాఠశాల అభివృద్ధి లో భాగస్వామ్యులు అవుతున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ సైదులు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బోయపాటి రాంబాబు, పుల్లయ్య, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, 1950 జనవరి 26 తేదీ రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ గణతంత్ర దేశంగా మారింది. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం తేదీ కావున ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని దేశంలో మహనీయులు మేధావులు నిర్ణయించారు. ఆనాటి నుండి మన భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాసామ్యంకు ప్రాధాన్యత పై సందేశం ఇచ్చారు.భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారత పౌరుడు గౌరవించాలని,ఇదే సమయంలో దేశ అభివృద్ధికి పాటుపడలని ఆయన పిలుపునిచ్చారు. దేశం లో నల్గొవా స్తంభంగా మీడియా ఉందని సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి,నానబాల రామ కృష్ణ, ఖమ్మం జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్, టీ.బీ.జె.ఎ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,టీ.బీ.జె.ఎ జిల్లా కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, నగర ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా,కార్యదర్శి నాయిని స్వాతి,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను,ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం,ఈ.సి రాంబాబు,పాగాయోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్, కుమార్, కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్,కె.నాగకృష్ణ,వి.నరేష్,పి.సంతోష్ కుమార్,టి. రామక్రిష్ణ,కె.నాగరాజు,సి.హెచ్.పూర్ణ చందర్,అల్లావుద్దీన్, మధు.బంక,ఎల్. రామ్మూర్తి, జ్యోతి తదితరులుపాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్య త, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశ పత్రాన్ని అందుకున్న ఖమ్మం జిల్లా డిడియన్ అర్చక సంఘం అధ్యక్షులు రమేష్ శర్మ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వం ద్వారా ఉత్తమ అర్చక గా ఎంపికైన డిడిఎన్ అర్చకులు రమేష్ శర్మ గణతంత్ర దినోత్సవ రోజున తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఉత్తమ అర్చకునిగా ఖమ్మం జిల్లా డి డి యన్ అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ను ఎంపిక చేశారు. సోమవారం ఖమ్మం పోలీసు పెరేడ్ గౌండ్ నందు జిల్లా కలెక్టర్ అనీదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ శర్మ మాట్లాడుతూ ఉత్తమ అర్చకగా నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉన్నదని దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ వీరస్వామి కి, ఆఫీస్ సిబ్బందికి, అర్చక ఉద్యగ సంఘం అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వర్లు కి గ్రాంట్ ఇన్ ఎయిడ్ అర్చక సంఘం అధ్యక్షులు దాములూరు వీరభద్రం శర్మ కి రాష్ట్ర డి డి యన్ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నావజ్జల ప్రసాద్ శర్మ కి,జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి యం భర్గవాచార్యులు కి మరియు జిలా కార్యవర్గనికి ,ఖమ్మం జిల్లా డి డి యన్ అర్చకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.



## కన్నుల పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్డియాలజీ విభాగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ పి.హర్షతేజ, మరియూ, విశిష్ట అతిథిగా ఇండియన్ ఆర్మీలో, జమ్మూ కాశ్మీర్ రెజిమెంట్లో నాయక్ గా 17 సంవత్సరాలు సేవలందించిన శ్రీ జి వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి, విశిష్ట అతిథుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ముఖ్య అతిథి హర్ష తేజ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల వేదిక మీదుగా విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని అలాగే దేశ రక్షణలో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ త్రివేణి విద్యాసంస్థలు విద్యార్థుల దేశభక్తి ని పెంపొందిస్తూ,వారి ఎదుగుదలకు ఎల్లప్పుడూ కంకణ ధారణ చేసి అభివృద్ధి కోసం కృషిచేస్తాయని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 76 సంవత్సరాల గణతంత్ర భారతదేశం ఎన్నో మైలురాళ్లను చేరుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అలాగే భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా, ఆర్థిక సామాజిక రక్షణ వ్యవస్థలుగా రూపొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులు గానం చేసిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి.పాఠశాలలోని ఎన్సీసీ విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో విద్యార్థుల టీం వర్క్ క్రమశిక్షణ లను ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆయా కార్యాలయాలలో జెండాలను ఎగురవేశారు. పలు ప్రవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషదారణ లో విశేషంగా ఆకట్టుకున్నారు. క్రీడల లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ ఎంప్లాయిస్...





- ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన 15 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం.

**నేలకొండపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మండలం లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ...వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన వారిని సోమవారం మండల విద్యాశాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొత్తం 15 మంది వివిధ శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారిని మండల పరిషత్ కార్యాలయం లో సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.... ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, సోసైటీ మాజీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు





**కల్లూరు జనవరి 26 ప్రజా జ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ముద్రలతో టీ షర్టులను పంపిణీ చేసిన పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి. సోమవారం కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మరియు ఉపసర్పంచి పరిమి కృష్ణవేణి భరత్లను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. మరియు మర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టీ షర్టులను పంపిణీ చేశారు. మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నికృష్ణ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ముద్రలతో కలిగిన టీ షర్ట్ లను పిల్లలకు అందించారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సాహకాలకు భారీగా పూర్వ విద్యార్థులు మరియు గ్రామస్తులు సహకరించి దీనికి తోడు ఆటలలోను చదువులలోనూ జనరల్ నాలెడ్జి లోను చదువుల పట్ల ఆసక్తి కలిగేలా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి మరువలేనిదని గురుకుల పాఠశాలలో సీట్లు సాధించే దిశగా ప్రభుత్వ పాఠశాలల నుండి చదువును అందించి మెరిట్ మార్కులు సాధించి గురుకుల పాఠశాలలోని అత్యధిక సీట్లను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సాధిస్తున్నారని అందుకు ఉపాధ్యాయులు పనితీరుకు నిదర్శనమని సర్పంచులు అన్నారు. ఈ కార్యక్రమంలో పేరువంచ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలాలి, మర్లపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమ్లా నాయక్ మరియు గ్రామపంచాయతీ ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ దీపికల మండల కమిటి అధ్యక్షురాలిగా పార్వతీబాయ్



**నేలకొండపల్లి, జనవరి 26 ప్రజా జ్యోతి:** గ్రామ దీపికల (వీవోఏ) సంఘం మండల కమిటి అధ్యక్షురాలు గా పార్వతిబాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గా రాజపుత్ర పార్వతీబాయ్, ఉపాధ్యాక్షురాలు గా సుధారాణి, కార్యదర్శి గా శ్రీలక్ష్మి, జాయింట్ సెక్రటరీ గా శేషమ్మ, కోశాధికారి గా ఉమామహేశ్వరీ, గౌరవ సలహాదారులు గా రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉమాదేవి, గౌరవ అధ్యక్షులు గా నాగమణి, రూపారాణి, ఈసీ సభ్యులు గా వెంకటలక్ష్మి, రేణుక, శైలజ, విజయ, ఝాన్సీ, నాగమణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన తొలి సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం





**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగం ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం ప్రసాదించిందని గొప్ప విలువలను కాపాడుకుంటూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న ఏడిఈ కోక్య నాయక్



**పాలేరు. ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి:** గణతంత్రం దినోత్సవం సందర్భంగా కూసుమంచి సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఈ భర్మావత్ కోక్యా నాయక్ సోమవారం ఉత్తమ సేవల అవార్డు అందుకున్నారు.వరంగల్ లోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కూసుమంచి విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు. మండలంలో ఆయన్ను పలువురు అభినందించారు.

# పాలేరులో చిన్న పిల్లల ఉచిత క్యాంపు



**పాలేరు ఆర్.సి జనవరి 26 ప్రజా జ్యోతి:** మండలంలోని చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే కూసుమంచి లో నెలకొల్పబడిన శ్రీనివాస చిన్న పిల్లల హెల్త్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని డాక్టర్ మండవ శ్రీనివాస్ తెలిపారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్ నందు చిన్నపిల్లల ప్రముఖ శిశువైద్య నిపుణులు, పీడీయాట్రిక్స్ 10 ఏళ్ళ విశేష అనుభవం గల డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 వ తారీకు ఆదివారం రోజు చిన్నపిల్లల ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత వైద్య చికిత్స మందులు పంపిణీ చేసి,ప్రతి ఆరు నెలలకి ఈ ఉచిత మెగా వైద్య శిబిరం చిన్నపిల్లల కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు అన్నారు.కూసుమంచి లో మా యొక్క చిన్నపిల్లల హాస్పిటల్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని డాక్టర్ మండవ శ్రీనివాస్ తెలిపారు.

# కల్లూరు మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కల్లూరు జనవరి 26 ప్రజా జ్యోతి:** అమరుల ప్రాణత్యాగాలకు ఫలితం గణతంత్ర దినోత్సవ వేడుకలు కల్లూరు మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. సోమవారం కల్లూరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు గ్రామపంచాయతీలలో సైతం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణన్ని తలపించేలా ఘనంగా నిర్వహించారు. కల్లూరు డివిజన్లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో దుర్గారెడ్డి, కల్లూరు రక్షకభట నిలయంలో ఎస్సై హరిత, కల్లూరు సొసైటీలో సీఈవో శ్రీనివాసరావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో సైతం మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచులు ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ప్రభుత్వం అధికారులు, ఉపాధ్యయులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

